# పావలాసిద్ధాంతం

వి.వి. సత్యప్రసాద్



జేబులో ఒక పావలా మాత్రమే వుంది. ఈ పావలాలోనూ ఏ పది పైసలకో ముందు బ్రేకులు బాగుచేయించుకుంటే. సైకిల్ని మొదట ఏక్సిడెంట్ల బారినుంచి తప్పించుకోవచ్చు. తర్వాత వెనక చక్రం బాగుచేయించుకోవచ్చు. కానీ ఈ పావలాలో ఈ రెండు బ్రేకులూ అవుతాయా? రిపేరవగానే కనీసం రూపాయేనా పుచ్చుకుంటాడేమో?

మా ఆఫీసుకి వెళ్ళేదారిలో సినిమా పోస్టర్ల స్తంభాల కింద ఓ కుర్రాడున్నాడు. ఆ స్తంభాల మధ్యగా ఓ చిరిగిపోయిన టార్పాలిన్ ముక్కని ఎండ తగలకుండా షెల్టర్‌లా అటూ, ఇటూ తాళ్ళతో కట్టాడు. ఓ పాత ట్రంకుపెట్టెలో సైకిల్ పనిముట్లు, సైకిల్ పంపు. ఒక చిన్న మూకుడులో నీళ్ళు పెట్టుకుని, ఫుట్‌పాత్‌ని కొంత ఆక్రమించుకుని, చిన్న దుకాణం పెట్టుకున్నాడు. ఎప్పుడూ హుషారుగా నవ్వుతూ ఉంటాడు. వాడు మంచివాడులాకూడా ఉన్నాడు. బతిమాలితే సాధ్యమైనంత తక్కువలో రిపేరు చేయవచ్చు. వాడి దగ్గరకు తీసికెడితే మంచిదని తోచింది.

సైకిలు మెల్లిగా తొక్కుకుంటూ వాడి దగ్గరకి చేరాను. వాడు మరొకరి సైకిల్‌కి గాలి కొడుతున్నాడు. ఎందుకో వాడివేళ మౌనంగా. అదోలా ఉన్నాడు. వాడు సాధారణంగా రిపేరు చేయించుకోడానికి వచ్చిన వాళ్ళతో మాట్లాడుతూ. నవ్వుతూ పని చేస్తుండటం నాకు గుర్తు. వాడెలా వుంటే నాకేంగానీ పావలాలోపుగా నా పని జరిగిపోతే అంతే చాలు. వాడు నన్ను చూడగానే ఏం చెయ్యాలి బాబూ? అన్నాడు. వాడికి సైకిల్ని చూపించి బ్రేకులు వెయ్యాలని చెప్పాను. సైకిల్ని పరీక్షగా చూసి, "దీనికి శాన రిపేరున్నది సార్" అన్నాడు.

"ముందు బ్రేకులు వెయ్యవయ్యా చాలు" అన్నాను. బ్రేకుల కండిషన్ ఓసారి చూసి,

---


**సలహాలివ్వడం వేరు, సహాయం చేయడం వేరు. పావలా కష్టాలు పావలాతో కాని తీరవు.**

---

"పూర్తిగా అరిగిపోయాయి సార్. రెండూ వెయ్యాలంటే ఓ అర్ధ రూపాయవుద్ది" అన్నాడు. ఒక్కసారి పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. వాడిని మంచి చేసుకుని బతిమాలుకుంటేతప్ప గత్యంతరం లేదనిపించింది.

"ఓ పదిహేను పైసలిస్తాను.......పోనీ పాతవే మంచి వేవైనా ఉంటే చూడవోయ్ ప్రస్తుతానికి పని జరిగేలాగ"... అన్నాను కాస్త లౌక్యంగా.

"మీరే అట్టాగంటే మాకు మాత్రం ఎట్టా గడుస్తుంది సార్" అన్నాడు. "అవుననుకో .... మీకూ మాకూ తేడా లేదూ? మీరు ఏ రోజు కారోజు కష్టపడి సంపాదించుకుని ఖర్చు పెట్టుకుంటారు. మీకు సంఘమూ. పరువూ. మర్యాదా, హోదా ఇలాటివాటితో సంబంధంలేదు. ఎనే ముఖ్యం మీకు. మీకు నెలకి ఒక్కసారే డబ్బు వచ్చి మాయమవ్వదు. కానీ మేమో! అటు గొప్పవాళ్ళంకాము, ఇటు మీలాగ బతకలేము........ రెండిటికీ చెడ్డ వాళ్ళం...."



వి. వి. సత్యప్రసాద్

వాడు నా సంభాషణ విన్న తర్వాత ఏం అనిపించిందో.... నవ్వుకుంటూ సైకి లందుకుని వెనక చక్రం ఊడదీసి సైకిల్ని కండిషన్‌లో పెట్టిస్తానని చెప్పి, ఈసారి వచ్చినపుడు పాత చొక్కా ఒకటి బహుమతి ఇమ్మని, నా దగ్గర మాట తీసుకున్నాడు.

వాడు పని చేస్తుండగా వాడితో సంభాషణలోకి దిగి, వాడి వివరాలు తెలుసుకోవాలని కుతూహలం పుట్టింది. వాడు చెప్పిన దాన్నిబట్టి నాకు తెలిసినదేమిటంటే, ముందు సైకిల్ షాపులో నెలకి పదిహేడు రూపాయల జీతం మీద నౌకరీ చేసేవాడు. ఆ యజమాని శుద్దదొంగ. పదిహేనురూపాయలివ్వడానికి చాలా బాధలు పెడుతూ వుంటే ఎలాగూ పని తెలిసిపోయిందికదా అని, ఈ ఫుట్‌పాత్ మీద చిన్న దుకాణం పెట్టుకుని, అక్కడ నౌకరీ మానేసి, స్వతంత్ర జీవనం సాగిస్తున్నాడు.

"మరి ఇప్పుడు నీ సంపాదన ఎలా ఉందోయ్" అని అడిగాను. వాడు చిరునవ్వు విసురుతూ" నాకు మీలాగ సంసారం బాదలులేవుగదా? కాని, మా అయ్యమాత్రం ఉన్నాడు సార్" అన్నాడు.

అని కాస్సేపు ఏదోఆలోచనలో పడ్డాడు.

'ఏమిటి అలాఆగిపోయావ్?' అన్నాను.

"ఏమీలేదు సార్....మా అయ్య ముసలోడు. నిన్న ఏదో జబ్బు చేసిందంటే సూట్టానికెల్లలేదు."

ఏమిటో చిత్రంగా మాట్లాడుతున్నాడు.

"మీ అయ్యతో ఉండటంలేదా నువ్వు?" అని అడిగాను.

ఈ ప్రశ్నతో వాడి తండ్రి తాలూకు కథనంతా వివరంగా చెప్పాడు—చాలా విచారంగా మొహంపెట్టి.

వీడికీ, వీడి తండ్రికి ఎప్పుడూ దెబ్బ


# మిని పజిల్ నెం-1.

## గెలవండి రూ. 15,000/-

ప్రవేశ రుసుము : 1 కూపను రూ. 1/-, 10 కూపన్లు రూ. 5/-

ముగింపు : 15-11-77 ఫలితములు : 20-11-77 "ఆంధ్రజ్యోతి" డైలీలో

| | | | | | |
|---|---|---|---|---|---|
| గు | | | | | × |
| సి | | | | | |
| భ | లే | | | | × |
| | | రా | ము | డు | × |

గడిలోని "చిత్రాల" పేర్లు తెల్ల కాగితముపై కరెక్టుగా వ్రాసి పంపవలెను. ప్రవేశ రుసుము క్రాస్ చేయని I. P. O. ద్వారాగాని, M. O. ద్వారాగాని పంపుతూ, M. O. రశీదు మీ కూపన్లతో జత పర్చండి. విజేతల లిస్టుకు. మినీ పజిల్ నె -2 ఎంట్రీలకు 0-45 పై. స్టాంపులు పంపండి. విజేతలకు టెలిగ్రాం ద్వారా తెలియపర్చబడును. మీ M. O. లు, కూపన్లు, I. P. O. లు ఈ క్రింది అడ్రసుకు పంపండి.

Sri BALAJI TRADERS, Mukherjee Gardens,
(P.o.) MIHIJAM-815354,(Dt)Dumka (Bihar) R.s. Chittaranjan.

సవరణ : మా సినీ పజిల్ నెం-1 లో 3వ ఆధారము చివర "నటీ నటులు" అని "ఆంధ్రజ్యోతి వీక్లీ 21-10-77 43వ పేజీలో తప్పుగా ప్రకటించబడినది. "నటీ నటులు"కు బదులుగా "నటి/నటుడు" అని చదువుకోవలెను. కీ సొల్యూషను ఏదో ఒక్క మాట మాత్రమే కరెక్టు.

ఇట్లు
శ్రీ బాలాజీ ట్రేడర్స్



# విశాఖ సాహితి స్వగతం

కవితా సమితిలాంటి చారిత్రాత్మక కవితా సంస్థలు. విశాఖ సారస్వత వేదికలాంటి వాఙ్మయ పీఠాలూ. విశాఖ రచయితల సంఘంలాంటి శక్తిమంతమైన రచయితల సంఘాలూ విశాఖపట్నంలోనే వుండగా 1971 ఏప్రియల్ నాలుగున పదహారుమంది రచయితలతో కొత్తగా ఏర్పడింది "విశాఖ సాహితి"



రచనకు కమిట్‌మెంటు అవసరమా కాదా. రచనంటే కేవలం ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడి చేసిందేనా, రచయితల కర్తవ్యం కొండగాలి లాంటి దుమారంలో కొట్టుకుపోవడమేనా అని యింకా రకరకాల సందేహాలు వచ్చినప్పుడు కాదని కీర్తిశేషులు అంగర వెంకట కృష్ణారావుగారంటె ఆ నాడలా వెలిగిన దీపం యింతై అంతై ఘనమై పోకుండా నిలబడి యే రచయిత అయినా ఒక రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడి వుండడంకన్న రచన అనే పవిత్రమైన ధ్యేయానికి కట్టుబడివుండడం అవసరమని, ముఖ్యమని నమ్మి సాహితీ క్షేత్రంలో రసవత్తర వ్యవసాయం చేస్తున్న యువతీ యువకులు అనేకమంది చేరేరిందులో.

కవిత్వానికి ఆనందమే. ఉపదేశమే ప్రయోజనాలుగా నమ్మినవారు వీరు. రాజకీయమే కాని. ఆర్థికమే కాని, సాంసారికమే కాని నిత్య జీవితంలోని మరో రంగానికి సంబంధించినదే కాని ఎందులోనైనా కష్టంలో వున్నవాణ్ణి చూసి సానుభూతి పొంది దాన్ని యితరులకి పంచిపెడదామని కలిగే సహజమైన కోరిక కొండొకచో మార్క్సిజం కావచ్చు. అయినా ఆ మేరకి ఈ రచయితలంతా మార్క్సిస్టులు.

స్వీయ రచనా పఠనం, వాటిమీద పరస్పర అభిప్రాయ వివరణ, సమకాలీన సాహిత్య సిద్ధాంతాలపై గోష్ఠుల, చర్చల నిర్వహణ-యివి విశాఖ సాహితి పద్ధతిగా నెలకు రెండుసార్లు నిర్వహించే కార్యక్రమాలు. అపైన విద్యాపీఠమైన విశాఖ నగరానికి సాహిత్యానికి సంబంధించిన మేధావులెవరొచ్చినా వారంగీకరిస్తే వారిని శ్రద్ధగా వినడం, యేడాదికి రెండు మూడు పుస్తకాలు సభ్యుల సహకారంతో ప్రచురించడం యివి ప్రత్యేక ఆదర్శాలు. ఈ లెక్కని 150 సమావేశాలూ పధ్నాలుగు పుస్తకాలు టర్నోవరు.

ఈ యేడాది ఆగస్టు 13, 14, 15 తేదీలలో విశాఖ సాహితి నిర్వహించిన సాహితీ మహోత్సవం పదేళ్ళ యిటు అటుగా ఏ వూళ్ళోనూ తటస్తపడని సాహితీ సంక్రాంతిగా విమర్శకులు పేర్కొన్నారంటే ఆ ఘనత ముఖ్యంగా "విశాఖ సాహితి"కి కాక ఆ సభల్లో పాల్గొన్న మేధావులకు, వక్తలకు చెందుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

—కొసనా.

---

లాపే. ఈ కుర్రాడు చెప్పినమాట ఏదీ వినడట ఆ ముసిలాడు. ఆరోగ్యం బాగా లేదని డాక్టరు చుట్ట కాల్చనీయొద్దనీ, సారా తాగనీయొద్దనీ చెపితే, వీడిమాట లక్ష్యపెట్టకుండా వీడికి తెలియకుండా వీడి జేబులో డబ్బులు తీసేసి రెండూ తాగేస్తూ ఉంటాడట వాడికి ఓపిక ఉన్నంతవరకూ సహించాడు. ఓ రోజు తీవ్రంగా దెబ్బలాడుకుంటే. ముసిలాడే వీణ్ణి ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని తరిమేశాడు. వాడు ఓ చిన్నగది అద్దెకు తీసుకుని వేరే వుంటున్నాడు.

"మరి ఇప్పు డతనికి ఎలా గడుస్తుంది?" కుతూహలంగా అడిగాడు. "మా అయ్యకేమి సార్.... సొంత కొంప వున్నాది. నెలకో ముప్ఫై రూపాయలు అద్దె డబ్బులొత్తుంటాయి." అన్నాడు.

మా సంభాషణ ఇంకా కొనసాగేదే - కానీ ఇంతలో నా స్నేహితుడు రాఘవరావు రోడ్డు అవతలి అంచున వెడుతూ నన్ను చూసి కేకేశాడు. నేను రోడ్డు దాటి అతని దగ్గరకి వెళ్లాను. అక్కడ కిళ్ళీకొట్టు దగ్గర సిగరెట్స్ కొనుక్కుని చెరొకటి కాల్చుకుంటూ, ఏవో విషయాలు మాట్లాడుకుంటున్నాము. నేను రాఘవరావుతో మాట్లాడుతున్నా, నా దృష్టి నా సైకిల్‌మీద రిపేరర్ మీదా అప్పుడప్పుడు పడుతూనే ఉంది-మధ్యలో ఆ సైకిల్ రిపేరు చేసే వాడి దగ్గరికి ఓ కుర్రాడు పరుగెత్తుకు రావడం, వాడు ఏదో చెప్పి పరుగెత్తుకు పోవడం చూశాను. రాఘవరావు వెళ్ళిపోయాక, నేను సైకిల్ రిపేరర్ వైపు రావడానికి ఉపక్రమించి. రోడ్ క్రాస్ చేయడంకోసం నిలబడ్డా. ఇంతలో ఒక శవాన్ని నలుగురు మోసుకు వెడుతున్నారు. వాళ్ళు ఈ సైకిల్ వాడిదగ్గర ఓ క్షణం సేపు ఆపారు. అందులో ఒకడు ఈ అబ్బాయిని తిట్టిపోశాడు. మళ్ళీ అందరూ అక్కణ్ణించి కదిలారు- ఈ అబ్బాయి, నా సైకిల్‌ని అలా ఒదిలేసి వాళ్ళతోకూడా కాస్త దూరం నడిచివెళ్ళి ఏదో మాట్లాడి వెనక్కి వచ్చేశాడు.


రు. 5000-00 విలువగల బహుమతి గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 34 మొదటి బహుమతి : వాచీలు. కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డు మొత్తముగల వమూనా ప్లెయర్. జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో (ఏదైనా ఒకటి.)

| | | | |
|---|---|---|---|
| 1 | 16 | 13 | 4 |
| 11 | 6 | 7 | 10 |
| 8 | 9 | 12 | 5 |
| 14 | 3 | 2 | 15 |

కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సగం ధరపై. ఇతర వాటితో వేరుగా వున్న ప్రత్యేక సొల్యూషనుకు మొదటి బహుమతి, అదేరకంగావున్న సొల్యూషనుకు కన్సొలేషను బహుమతి వుండును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది. ఆఖరు తేదీ : 7-12-77

నిబంధనలు : 1. తెల్లకాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 2 (రెండు) నుండి 17 (పదిహేడు) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 38 (ముప్పై ఎనిమిది) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో వ్రాయబడిన విధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్ట మొదటగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును.

IMPEX INDIA (WAJ) Besti Chinotian, Paharganj, New Delhi—55,

వాడు తిరిగి వచ్చి కూర్చునే సరికి నేను అక్కడికి చేరాను. వాడి కళ్ళు కన్నీటితో తడిసి వున్నాయి.

"ఎందుకొయ్ ఏడుస్తున్నావ్?" అన్నాను.

"మా అయ్యా సార్.. గంటకితం సచ్చిపోయాడంట."

నేను నిర్ఘాంతపోయాను - పాపం.... ఇప్పటిదాకా తండ్రి గురించే చెప్పాడు. ఈ రోజే వాడికి చావు రావాలా! చాలా హృదయ విదారకమైన సంఘటన. అయినా వీడేమిటి? అంతవరకూ వెళ్ళి తిరిగి వచ్చేశాడు. తండ్రి చనిపోతే పని మానేసి వెళ్ళి దహన క్రియలూ అవీ జరిపించక ఎవరో పోయినట్టు ఊరుకున్నాడు.

"ఏమయ్యా! మరి ఇలా ఉండిపోయావేమిటి?పని మానేసి వాళ్ళ కూడా స్మశానం దాకానైనా వెళ్ళక్కర్లేదా? వెళ్ళు...ఇక నా సైకిల్ రిపేరు చాల్లే...." అన్నాను.

వాడు మరింత గొల్లుమని ఏడ్చి అక్కడ గోనె గుడ్డమీద చతికిలబడిపోయాడు. వాడి ఏడుపు చూస్తుంటే నాకు మరింత బాధ కలిగింది.

"నాయనా. నువ్వు చిన్న కుర్రాడివి. నా మాట విను... ఇలా ఏడుస్తూ కూర్చుంటే పోయినవాళ్ళు తిరిగి వస్తారా?" అని స్టాక్ కన్సొలేషన్లు చెప్పడం మొదలుపెట్టాను.

వాడి ఏడుపుని మధ్యలో ఆపి,

"నా కష్టం మీకు తెల్వదు సార్.... పోయినోడు ఇయ్యాలే పోయాడేటా అని నేనేడుత్తున్నాను. ఆ ఎదురుగా టీ దుకాణం వోణ్ణి సూడండి.. ఆడికీ, నాకూ జగడమైనాది సార్.... ఆడేమో మునిసిపాలిటీ వోళ్ళకి నా మీద పితూరీ సేసిండు. ఈ దుకాణం ఎట్టిన కాణ్ణించి ఇప్పటిదాకా పన్ను గట్టలేదని మున్సిపాలిటీ వోళ్ళు పది రూపాయల పైను ఏశారు సార్ - రేపుగాని కట్టకుంటే, వాళ్ళొచ్చి కానా గడబిడ సేత్తారు సార్—జబర్దస్తీగా నా సామానంతా లాక్కెళ్ళిపోతారు సార్— పొద్దుట్నుంచి కూకుంటే ఆర్రూపాయలొచ్చాయి. సందేశదాకా కూకుంటే మరో నాలూపాయలొత్తాయని పట్టుదలతో పని సేత్తున్నా సార్-నా కరమ కాకపోతే మా అయ్యా ఇవాళే పోవాలా? దుకాణం ఎట్టా మూసేది సెప్పండి? పోయినోడు ఎట్టాగూ పోయాడు. మా సుట్టాలు ఆయనీ సూసుకుంటారు. నేను మరో నాలూపాయలొచ్చేదాకా కూకుని, తర్వాతే మా అయ్య సంగతి జూసుకుంటా అంతకుదప్ప నేనేటి సెయ్యగల్ను సెప్పండి? అన్నాడు మధ్య మధ్యలో వెక్కిళ్ళతో-ఆయాసంతో-ఆవేదనతో!

వాడి ప్రవృత్తికి ఆశ్చర్యపోయాను!

వాడికున్న జటిల సమస్యని ఏ విధంగా పరిష్కరించాలో అర్థంకాలేదు. పోనీ.... వాడి పైను కట్టి నేనేదైనా సహాయం చెయ్యగలనా.. అనుకుంటే....

ఒకసారి జేబు చూసుకున్నాను.

ఉచితంగా సలహాలివ్వడమే కాని సమయానికి సహాయం చెయ్యలేని నా అసహాయతకి నిట్టూర్చి, ఉన్న ఒక్క పావలాని వాడికిచ్చేసి. బుర్ర గోక్కుంటూ ఇంటి దారి పట్టాను.

★




# తిరుమల-తిరుపతిలో వసతి సౌకర్యాలు

తిరుపతిలోను, తిరుమలలోను ఉచితంగా యిచ్చే సత్రములు (ధర్మ శాలలు) తిరుమల - తిరుపతి దేవస్థానం వారికి చాలా కలవు.

తిరుమలలో అందమైన వందలాది కాటేజీలు వున్నాయి. చాలా తక్కువ చార్జీలు వసూలు చేస్తారు. సగం కాటేజికి అయితే అయిదు నుంచి తొమ్మిది రూపాయలవరకు, పూర్తి కాటేజి అయితే 10 నుంచి 20 రూపాయల వరకు చార్జీలు వసూలు చేస్తారు. సగం కాటేజి అయిదుగురు సభ్యులుగల కుటుంబానికి, పన్నెండు మంది సభ్యులుగల కుటుంబానికి పూర్తి కాటేజి బాగా సరిపోతుంది.

అన్ని సౌకర్యాలతో తిరుమలలో 10 వేల నుంచి 15 వేల వరకు యాత్రికులు వుండవచ్చు. కాని, తరచుగా దేవాలయానికి వచ్చే యాత్రికుల సంఖ్య 25 వేలకు మించుతూ వుంటుంది. అందువల్ల, చివరి నిమిషంలో యిబ్బంది పడకుండా వుండడానికి కాటేజీలను ముందుగానే రిజర్వు చేసుకోవలసిందని యాత్రికులకు సలహా.

రిసెప్షన్ ఆఫీసర్, తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుమల (టెల్: 2571) కు వ్రాసి వారం రోజులు ముందుగానే కాటేజి రిజర్వు చేసుకోవాలి. రిజర్వేషన్ కోరుతూ పంపే ధరఖాస్తులతోపాటు, 20 రూపాయల డిమాండ్ డ్రాఫ్టుగాని, మని ఆర్డర్ రశీదుగాని పంపించాలి. లభ్యమయ్యే అవకాశాన్నిబట్టి కాటేజి రిజర్వు చేయడం జరుగుతుంది. అదనపు సొమ్మును వాపస్ చేయడం జరుగుతుంది.

మనిఆర్డరుగాని, డిమాండ్ డ్రాఫ్టుగాని తిరుమలలో అందగానే, ధరఖాస్తుదారులకు రిజర్వేషన్ కార్డులు పంపించబడును. కాటేజి కేటాయింపు కోసం ఆ రిజర్వేషన్ కార్డులనుగాని, మనియార్డర్లు, డిమాండ్ డ్రాఫ్టు రసీదులనుగాని తిరుమలలోని ఎంక్వైరీ ఆఫీసులో చూపించాలి.

సామాన్యంగా రిజర్వేషన్ ఒక రోజుకు మాత్రం చేస్తారు. ఇంకా ఎక్కువ రోజులకు కావాలంటే లభ్యమయ్యే కాటేజీలమీద ఆధారపడి వుంటుంది. ముందుగా హామీ యివ్వడం జరగదు.

యాత్రికులు తమ సామాన్లను భద్రపరచుకోడానికి తిరుపతి: తిరుమల దేవస్థానముల వద్ద "క్లోక్ రూమ్స్" సౌకర్యాలు వున్నాయి. వంటచేసుకోడానికి పాత్రలు కావలసివస్తే, కొద్దిపాటి డిపాజిట్టు చెల్లించి యాత్రికులు వంట పాత్రలు దేవస్థానముల నుంచి తీసుకోవచ్చు. 30 రూపాయలు డిపాజిట్టు చేస్తే గోద్రేజ్ తాళాలుకూడా యాత్రికులకు యిస్తారు.

తిరుమలవద్ద దేవస్థానముల వారు పెక్కు ఫలహార శాలలను నడుపుతున్నారు. న్యాయమైన ధరలకు ఫలాహారం ఆ శాలలలో అమ్ముతారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.